నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12


ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ శాసనసభ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. పది నియోజకవర్గాలకు సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించడంతో అందరూ తమ అనుచరగణంతోపాటు కుటుంబ సభ్యులను సైతం రంగంలోకి దించి ప్రచారంలో దూసుకుపోతున్నారు. వాడవాడలా.. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ.. మ్యానిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ఇప్పటికే పట్టణాలు, పల్లెలు, మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయని, ఆ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రచారానికి వెళ్తున్న అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి.. పూలు చల్లుతూ.. బొట్టుపెట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు.

*- ఖమ్మం, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కారు.. ప్రచార జోరు






- ఉమ్మడి జిల్లాలో ముమ్మరంగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన
- మ్యానిఫెస్టోను చూపుతూ అంశాలపై వివరిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన స్వాగతం పలుకుతున్న పల్లెలు

లోపలి పేజీల్లో..



తుమ్మల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో

## ఖమ్మం నగరానికి చేసిన మేలు ఏమిటి?

నా హయాంలోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి
బీఆర్ఎస్‌కు ఓటు వేసి విలువలు లేని తుమ్మలను ఓడించాలి
రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

4

## సీఎం సభకు భారీగా జనసమీకరణ చేయాలి

సభలో 70 వేల మంది కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు
9వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తున్నా..
సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య



కల్లూరులో సీఎం సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

8

## 5న సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలి

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

8వ పేజీలో



బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా

## అభివృద్ధికి కేరాఫ్ పాలేరు

- అభివృద్ధిలో దూసుకుపోతున్న పాలేరు నియోజకవర్గం
- భక్తరామదాసు ఎత్తిపోతలతో పంటలు సస్యశ్యామలం
- పల్లె ప్రగతితో మారిన పల్లెల రూపురేఖలు
- నియోజకవర్గానికే తలమానికం మత్స్య, నర్సింగ్, జేఎన్టీయూ కళాశాలలు
- 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'తో పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

4వ పేజీలో

